# TAM పత్రిక

JANUARY 2019 • VOLUME: 5 ISSUE: 1

## నూతన సంవత్సర, సంక్రాంతి
## శుభాకాంక్షలతో


- జంబలకిడి పంబ 15
- ఈ పెద్దోళ్ళున్నారే.. 20


www.tamaryland.org

## మేరీలాండ్ తెలుగు సంఘం పత్రిక

# ADVISORY BOARD



Dr. Yadla Hema Prasad



Dr. Narisetti Innaiah



Mr. J Subbarayudu



Smt. Rajashree Pakala



Mr. Meer Abdullah

ఎల్లప్పుడూ విలువైన సలహాలు ఇస్తూ, అన్ని రకాలుగా సహాయం అందించే మా సలహా మండలి సభ్యులు శ్రీ యడ్ల హేమ ప్రసాద్ గారికి, శ్రీ నరిసెట్టి ఇన్నయ్య గారికి, శ్రీ జక్కంపూడి సుబ్బారాయుడు గారికి, శ్రీమతి రాజశ్రీ గారికి, శ్రీ మీర్ అబ్దుల్ల గారికి మా హృదయపూర్వక కృతజ్ఞతలు.

# FOUNDERS



Srinivas Kukatla




Srini Samineni



Venkat Yarram



Suresh Geda

శ్రీనివాస్ కూకట్ల, శ్రీనివాస్ సామినేని, వెంకట్ యర్రం, సురేష్ గెడ...ఈ నలుగురు TAM కు నాలుగు స్థంభాలై మేరీలాండ్ లోని తెలుగు వారందరినీ ఒక్క తాటి పైకి తెచ్చే కార్య సాధనలో విజయవంతమయ్యారు. వీరి కృషికి ఫలితంగా ఆగస్టు 15, 2015 న TAM ఆవిర్భవించింది. మేరీలాండ్ లోని తెలుగు వారందరికీ సుపరిచితులైన వీరి స్నేహభావమే ఎన్నో కుటుంబాలను TAM సభ్యులుగా చేసింది. పదవులతో సంబంధం లేకుండా మేరీలాండ్ లోని తెలుగు వారి మధ్య సత్సంబంధాలు ఉండే విధంగా వీరు ఎల్లప్పుడూ పాటు పడతారు.

# BOARD OF DIRECTORS



Raj Yaramala - Chairman



Vinod Shekhar - Secretary



Apparao Pathuri



Srini Dama



Anuradha Oruganti



Kalyani Sunkireddy



Rakesh Madhav



Sainath Bandari

# EXECUTIVE COMMITTEE



Srini Samineni
President



Suresh Geda
Previous President



Venkat Naraharisetty
Vice President



Venkat Kukatla
General Secretary



Vamshi Ingu
Jt. Secretary



Nagaraju Krishna
Treasurer



Kiran Talluri
Jt. Treasurer

# TAM పత్రిక

## జనవరి 2019


ప్రధాన సంపాదకులు

Editor in Chief

**రాజశేఖర్ చెరుకూరి**

సహాయ సంపాదకులు

**శ్రీనివాసరావు దామా**



The opinions expressed in TAM Patrika belong to the individual authors & do not necessarily reflect those of TAM or the Editorial Board.



**TAM Patrika**

**Telugu Association of Maryland**

**Phone: 410-562-1874**

**info@tamaryland.org**




## ... విషయ సూచిక ...


| | |
|---|---|
| అధ్యక్షుని సందేశం | 5 |
| సంపాదకీయం | 6 |
| దసరా దీపావళి సంబరాలు 2018 | 7 |
| జంబలకిడి పంబ (కథ) | 15 |
| ఈ పెద్దోళ్ళున్నారే (కథ) | 20 |
| తైలవర్ణ చిత్రాలు | 26 |
| సహాయం సంతోషం | 28 |
| తెలుగు వెలుగు (కవిత) | 31 |
| పుష్ప నీరాజనం (కవిత) | 32 |
| Crossword | 33 |
| నా ఉబర్ అనుభవాలు | 34 |
| TAM వంటిల్లు (రవ్వ ఢోక్లా) | 39 |
| క్రిస్మస్ సంబరాలు | 42 |

# Telugu Association of Maryland

## మేరీలాండ్ తెలుగు సంఘం



## అధ్యక్షుని సందేశం

ఎక్కడ గుంటూరులోని తుమ్మలపాలెం.. ఎక్కడ అమెరికాలోని మేరీలాండ్..లోతుగా ఆలోచిస్తే జీవితం అనుకోని సంఘటనల సమ్మేళనమే కదా అని అనిపిస్తూ ఉంటుంది. ఉన్న నాలుగు ఎకరాల్లో ఎండను వానను తట్టుకుని ఎకరాకు ఎన్ని బస్తాలు పండించాలి అని కలలు కనే కుటుంబ స్థాయి నుండి నేడు ఏసీలో కూర్చుని డాలర్లు సంపాదించే స్థితికి వచ్చానంటే ఆశ్చర్యంగా ఉంటుంది. అయితే వ్యవసాయం కన్నా డాలర్లు సంపాదించడం గొప్ప అని నేను ఇప్పుడు సైతం భావించడం లేదు. ఎంత సంపాదించినా పట్టెడన్నం నోట్లోకి పోవాలంటే రైతన్న చలవ ఉండాల్సిందే. కాబట్టి ఎవరి గొప్పతనం వారిదే. కష్టాల్లో ఉన్నా సుఖాల్లో ఉన్నా తోటి మనుషులను గౌరవిస్తూ ముందుకు సాగటం ఆ నేపథ్యమే నాకు నేర్పింది.

చిన్నప్పుడు ఉన్న అర కొర సదుపాయాలతో బుద్ధిగా చదువుకుంటూ, ఈ చదివిన చదువుతో భవిష్యత్తులో నిలదొక్కుకోగలనో లేనో అనే అభద్రతా భావం నుండి కుటుంబానికి, బంధువులకు, స్నేహితులకు సాయపడగల శక్తి నాకు కలుగుతుందని కలలో కూడా ఊహించలేదు. అయితే ఈ ప్రయాణంలో నాకు సహకరించిన వారెందరో ఉన్నారు. పెంచి పెద్ద చేసిన తల్లిదండ్రులు, విద్యా బుద్ధులు నేర్పిన ఉపాధ్యాయులు, మంచికీ చెడుకీ తోడున్న సావాసగాళ్ళే కాక నేను ఉపాధ్యాయుడిగా ఉద్యోగ జీవితం మొదలు పెట్టినప్పుడు "నేను ఇంకా పైకి ఎదగగలను" అని నాకు విశ్వాసం కల్పించిన నా విద్యార్థులు.. ఇలా ఎందరో నా ఈ ప్రస్థానానికి మూల కారకులు.

ఒక మనిషి ఎదగాలంటే అతని ఒక్కడి వల్లే సాధ్యం కాదని, ఆ ప్రయాణంలో ఎందరో మెట్లుగా ఉండి దారి పరుస్తారని, వారిని ఎప్పుడూ విస్మరించరాదని నాకు ఈ జీవితం నేర్పిన పాఠం. ఆ పాఠం నేను పాటిస్తూ, చుట్టూ ఉన్న వారిని గౌరవిస్తూ ముందుకు సాగబట్టే ఈ రోజు తెలుగు అసోసియేషన్ ఆఫ్ మేరీలాండ్ (TAM) కి అధ్యక్షుడిగా ఎన్నికవడానికి కారణమని నేను ప్రగాఢంగా విశ్వసిస్తాను. ఐకమత్యమే మహాబలం అన్న నానుడి మనసా వాచా నమ్మే నేను మేరీలాండ్ లోని తెలుగు మిత్రులందరినీ కలుపుకుని ముందుకు సాగుతూ తెలుగు సాంప్రదాయాలను, సంస్కృతినీ గౌరవించుకుంటూ.. తెలుగు వారికి ఏ ఆపద వచ్చినా సభ్యులందరినీ చైతన్యపరుస్తూ ఏక తాటిపై నిలిపి సహాయం చేసే విధంగా అహర్నిశలూ పాటుపడటానికి సిద్ధంగా ఉన్నాను.

ఇంతకు ముందు కొన్ని సంస్థలలో పని చేసినా మంచి స్నేహితులెందరినో ఇచ్చిన తెలుగు అసోసియేషన్ ఆఫ్ మేరీలాండ్ (TAM) కు పని చేయడం నాకు అమితానందాన్ని ఇస్తుంది. TAM వ్యవస్థాపక సభ్యుడిగా, కన్వీనర్‌గా, బోర్డ్ ఆఫ్ డైరెక్టర్ గా ఎన్నో కార్యక్రమాలను దగ్గరుండి చూసుకున్న అనుభవం నాకు ఇప్పుడు ఉపయోగపడుతుంది. ఎన్నో మంచి కార్యక్రమాలు నిర్వహించే TAM నియమావళికి ఎటువంటి ఆటంకం కలగకుండా మరిన్ని మంచిపనులు చేస్తూ మరింత మందికి సాయపడగలిగే విధంగా ముందుకు సాగుతాను. కుల, మత, జాతి, వర్గ, లింగ భేదాలు మరియు భేదాభిప్రాయాలు లేకుండా అందరినీ కలుపుకుంటూ, నలుగురికీ మంచి చేసే దిశగా ఆలోచిస్తూ తెలుగు వారంతా ఒక్కటే అనే సదుద్దేశంతో వ్యవహరిస్తానని మాట ఇస్తున్నాను.



ఇట్లు..మీ..

శ్రీనివాస్ సామినేని

# సంపాదకీయం



## కులం మూలం ఇదం జగత్!

చదువు సంస్కారం నేర్పుతుంది, మనుషుల మధ్య మానవత్వం అనే విశ్వాసాన్ని పెంపొందిస్తుంది, సామాజిక అసమానతలు తొలగిస్తుంది అని విన్నాం.. చదువుకున్నాం. అలాంటి ఉన్నత చదువులు చదివే వారు మాత్రమే వచ్చే అమెరికా వంటి దేశాల్లో మన తెలుగు వారు ఎటువంటి భేషజాలు, కులమతాల పట్టింపులు లేకుండా ఉన్నతంగా ఉండాలి అని అందరం భావిస్తాం. కానీ వాస్తవాలు మాత్రం బహు దూరం. ఇక్కడ రాష్ట్రానికో తెలుగు సంఘమే కాక ఎన్నో జాతీయ సంఘాలు. అందరూ పట్టుకునే జెండా ముఖ చిత్రాలు సేవా కార్యక్రమాలు, సంస్కృతిని ఉద్ధరించడమే అయినా..చాలా మందిని నడిపించే అజెండా మాత్రం కులమే.

కడుపు నిండని వాడికి కలిగేది ఒకటే ఆకలి. అది అన్నం ఆకలి. కానీ కడుపు నిండిన వాడికి, డబ్బు మెండైన వాడికి పలు రకాల ఆకలి కలుగుతుంది. అది కులం, మతం, డబ్బు వంటి రూపాల్లో బయట పడుతుంది. కులమతాల మాటున, రాజకీయ పార్టీల చాటున పెట్టే కొన్ని సంస్థలు తెలుగు రాష్ట్రాలకే పరిమితం అనుకుంటే.. అవి అమెరికాకి కూడా పాకడం కడు శోచనీయం. అలాంటప్పుడు ఆ సంఘానికి కులం పేరే పెట్టుకుంటే కనీసం వారి ధైర్యానికి మెచ్చుకోవచ్చు. కానీ మంచి పదాల కూర్పుతో సంస్థల పేర్లు పెట్టి వాటి మాటున చేసే కుల రాజకీయాలు కడుపులో దేవినట్లు ఉంటాయి. "మన" వాడికే ఫలం, "మన" వాడికే అందలం అనే జాడ్యం పెరిగిపోతోంది. కులాల కుంపట్లో రాజకీయ ఆజ్యం పోస్తున్నారు.

గుడ్డిలో మెల్ల అయిన విషయం ఏమిటీ అంటే అమెరికాలోని భావితరాల వారి మీద కులం అనే ఈ విష ప్రభావం తక్కువగా ఉండటం. కాకపోతే తెలుపు-నలుపు-బ్రౌన్ అనే ఇబ్బందులు ఉన్నా వీటంతట ప్రభావం ఉండవు. కులం, మతం, ప్రాంతం, భాష, జాతీయత, లింగ భేదం... కారణమేదయినా కావచ్చు... మనుషులమన్నది మరచిన నాడు, అందరి రక్తం ఎరుపే అన్న నిజం నిర్లక్ష్యం చేసిన నాడు చివరికి మిగిలేది మనుషుల మధ్య రణమే. మానవత్వపు మరణమే! ఇటువంటి వాటికి దూరంగా ఇప్పటి వరకూ TAM సంస్థని ముందుకు తీసుకెళ్తున్నందుకు సంతోషిస్తున్నాం. ఇక ముందు కూడా పని చేసే వారికే పట్టం అనే మాటకు కట్టుబడి ఉంటాం అని మాట ఇస్తున్నాం. పండుగ ఏదయినా, ఎవరిదైనా.. సభ్యులందరం కలివిడిగా కలిసి చేసుకుంటున్నాం. తెలుగు రాష్ట్రాలా, ఇతర రాష్ట్రాలా, అమెరికానా, భారతదేశమా అనేది చూడకుండా చేతనయిన సాయం అందిస్తున్నాం.


మీ..రాజశేఖర్ చెరుకూరి

ఎడిటర్, TAM పత్రిక

# దసరా దీపావళి సంబరాలు 2018

సాంస్కృతిక కార్యకలాపాల కమనీయమైన దృశ్యం ఒక వైపు, శ్రవణానందకరమైన సంగీత విభావరి ఇంకొక వైపు, చవులూరించే తెలుగింటి రుచులు మరొక వైపు. దాదాపు 1000 మంది హాజరయిన TAM వారి దసరా దీపావళి సంబరాలు నవంబర్ 17, 2018 న మేరీలాండ్ లోని బెల్ట్స్‌విల్లే లోని హై పాయింట్ హైస్కూల్ నందు అంగరంగ వైభవంగా జరిగాయి. దృశ్యానందకరమైన అలంకరణ ప్రత్యేక ఆకర్షణగా నిలవగా... విశిష్ఠ అతిథి, ప్రముఖ తెలుగు చిత్ర పరిశ్రమ సంగీత దర్శకులు అనూప్ రూబెన్స్ గారి చేతుల మీదుగా TAM పత్రిక ప్రత్యేక సంచిక ఆవిష్కరణ జరగగా...తెలుగు రాష్ట్రాల నుండి ప్రత్యేకంగా TAM దసరా దీపావళి సంబరాలకై విచ్చేసిన ప్రముఖ గాయనీమణులు గీతా మాధురి, రేనీనా రెడ్డి, ఉమా నేహా మరియు ప్రతిభావంతమైన గాయకులు ధనుంజయ్, వేణు శ్రీరంగం గారు అనూప్ రూబెన్స్ సంగీత సారధ్యంలో ప్రత్యక్ష సంగీత ఝరితో విచ్చేసిన ప్రేక్షకులను ఉర్రూతలూగించారు. శాస్త్రీయ సంగీత గానంతో మొదలుపెట్టి కైపెక్కించే హుషారైన గీతాలతో ఆద్యంతం సభికులందరినీ ఉత్సాహంగా నాట్యం చేయించారు.

ఈ కార్యక్రమంలో భాగంగా అనూప్ రూబెన్స్ గారు స్వరపరిచిన మనం, పైసా వసూల్, గుండె జారి గల్లంతయ్యిందే, ఇష్క్ మొదలగు సూపర్ హిట్ చిత్రాల్లోని పాటలను ఆలపించి గాయనీ గాయకులు సభికులను ముగ్ధులను చేశారు. TAM కొరకు అనూప్ రూబెన్స్ ప్రత్యేకంగా స్వరపరిచిన మేలోడీ గీతం మనసుకి హత్తుకుంది. "మనం" సినిమాలోని "కని పెంచిన" పాటను ఆలపించి అందరినీ అబ్బురపరిచిన మేరీలాండ్ చిన్నారి ఆద్విక సనిపిని ఈ కార్యక్రమంలో మరొక హైలెట్ గా నిలిచింది.



TAM ముఖ్య నిర్వాహకుల్లో ఒకరైన శ్రీనివాస్ కూకట్ల మాట్లాడుతూ స్థాపించిన అనతి కాలంలోనే ఎంతో మంది మన్నన చూరగొన్న TAM సంస్థ ఇలానే మేరీలాండ్ తెలుగు ప్రజల అవసరాలు తీరుస్తూ మరింత పైకి ఎదగాలని ఆకాంక్ష వ్యక్తం చేశారు. తరువాత అప్పటి అధ్యక్షుడు సురేష్ గెడా మాట్లాడుతూ గత సంవత్సర కాలంగా TAM ఆధ్వర్యంలో తన అధ్యక్షతన జరిగిన సాంస్కృతిక మరియు సహాయ కార్యక్రమాలను ప్రేక్షకుల కరతాళ ధ్వనుల మధ్య వినిపించారు. ఈ కార్యక్రమం జరగటానికి ముఖ్యమైన స్పాన్సర్లకు షీల్డులు బహూకరించి TAM సభ్యులు తమ కృతజ్ఞత తెలియజేశారు. అనంతరం 2018-2019 సంవత్సరానికి గాను ఎన్నుకోబడిన నూతన అధ్యక్షుడు సామినేని శ్రీనివాస్ ని అప్పటి అధ్యక్షుడు సురేష్ గెడా సభికులకు పరిచయం చేశారు. నూతన అధ్యక్షుడు సామినేని శ్రీనివాస్ మాట్లాడుతూ గత కొన్ని సంవత్సరాలుగా TAM ని ఎంతో అభివృద్ధి చేసిన శ్రీనివాస్ కూకట్ల, సుబ్బు శిస్ట, సురేష్ గెడా లను ఆదర్శంగా తీసుకుని మరింత మెరుగ్గా సేవలు అందించే దిశగా వ్యవహరిస్తానని సభికులకు వాగ్దానం చేశారు. అనంతరం నూతన కార్యవర్గాన్ని సభికులకు పరిచయం చేయడం జరిగింది.

ఈ కార్యక్రమానికి ప్రత్యేకంగా పసందైన విందుని అందించిన పారడైజ్ ఇండియన్ కుజీన్ వారికి TAM ప్రత్యేక కృతజ్ఞతలు తెలియజేసింది. హెల్ప్ లైన్ ద్వారా విశిష్టమైన సేవలందిస్తున్న డాక్టర్ ఉషా వేములకొండ గారికి మరియు డాక్టర్ జాస్తి ధరణి గారికి, టీం ఎయిడ్ తరఫున సేవలందిస్తున్న ముళ్ళపూడి సోంబాబు గారికి, TAM కార్యక్రమాలన్నింటిని సహృదయంతో ముందుకు తీసుకెళుతున్న కార్యవర్గ సభ్యులందరికీ, కార్యక్రమానికి విచ్చేసి విజయవంతం చేసిన సభ్యులందరికీ TAM తన కృతజ్ఞతలు తెలియజేసింది. TAM కార్యక్రమం ఆసాంతం ప్రేక్షకులు ఆస్వాదించగా ఆఖరున జాతీయ గీతాలాపనతో వందన సమర్పణ జరిగింది.




TAM








MASALA
Telug
TAM
TELUGU ASSOCIATION OF MARYLAND


V6
NEWS
TAM




Telugu




స్వాగతం!
మేరీలాండ్ తెలుగు సంఘం
TAM
TELUGU ASSOCIATION OF MARYLAND
సుస్వాగతం!!






WELCOME TO
TAM
DIWALI EVENT


nt Sponsors
స్వాగతం!
TAM
lugu Associatio









# Our Proud Sponsors


## International Software Systems Inc.

7337 Hanover Pkwy Suite #A, Greenbelt, MD 20770
**Phone:** 301.982.9700
**Fax:** 301.982.0500
**Toll free:** 1.877.982.ISSI
http://www.issi-software.com

- ✓ Health Information Technology
- ✓ Software Engineering
- ✓ Data Management
- ✓ Cloud Engineering
- ✓ Identity and Access Management

## Chags Health Information Technology, LLC (C-HIT)

**Address:** 10500 Little Patuxent Pkwy, Suite 400, 430 Columbia, MD 21044
**Phone:** 1 (301) 850-0630 | **Fax:** 1 (844) 248-9994
www.chitinc.com

# Our Proud Sponsors






# జంబలకిడి పంబ



-- రవి కొప్పరపు

కొన్ని వారాల క్రితం నేనూ, మా ఆవిడ వీకెండు లో పనుల గురుంచి మాట్లాడుతుంటే మా ఆవిడంది "అన్నట్టు చెప్పడం మరిచా, నాకు తెలిసిన ఒకాయన ఇండియా నుండి వస్తున్నారు కలవడానికి. ఆయన డాక్టరు. నేనెళ్ళి ఇంటికి తీసుకొస్తాను మెట్రో స్టేషను నుంచి". మా ఆవిడ నేను కలిసి చదువుకున్నాం కాబట్టి ఆవిడ ఫ్రెండ్సు దాదాపు అందరూ నాకు కూడా తెలుసు. మరి ఈ కొత్తతనెవరో తెలీదు. ఎలా తెలుసని అడిగితే, ఏదో ఫేసుబుక్ గ్రూపులో పరిచయం అయ్యారట, ఆయనకేదో కాన్ఫరెన్స్ ఉందని వస్తున్నారట. మరీ అంత పరిచయం లేనివారైతే ఆ మెట్రో స్టేషనుకి దగ్గరే ఏదో ఒక కాఫీ షాపులో కూర్చొని మాట్లాడుకోవచ్చు కదా, ఇంటి దాకా ఎందుకు  అని అన్నాను. నా బాధ నాది. ఏదో వీకెండు లో హాయిగా సోఫాలో కూర్చొని, అర్థం పర్థం లేని ఏ తెలుగు సినిమానో ఏదో చూసి, కాసేపు ఆన్‌లైన్‌లో అనవసర విషయాలన్నీ చదువుతూ, ఇవన్నీ చూసి బుర్ర అనేది అప్పటికీ వుంటే, కాస్త కథలో ఏదో రాసుకుందామని ప్లాన్. (ఈ ప్లాన్ ఇప్పటి వరకు ఒక్కసారీ పని చెయ్యలేదు. మా వార్డెన్...ఆ, అదే...మా ఆవిడ, ఎత్తుకు పై ఎత్తులు వేసి ఏదో ఒక పని చేయిస్తూ వుంటుంది).

"ఆయన అమెరికాలో ఇండియన్సు ఎలా వుంటున్నారో, ఇల్లు అవీ చూడాలని ఉందట. అందుకే తీసుకొస్తున్నా". కనీసం తీసుకు రానా? అని అడగడం స్టేజి దాటిపోయి, తీసుకొస్తున్నా అనే డెసిషన్ స్టేజి కొచ్చేసిందన్నమాట. సరే, వాళ్ళొచ్చినప్పుడు  ఒకసారి 'హాయ్' అని చెప్పి, వాళ్ళు వేరే రూములో మాట్లాడుతుంటే నేను టీవీ చూసుకోవచ్చు కదా అనే (విఫలమైన) ఆలోచన ఒకటొచ్చింది. తానొకటి తలిస్తే మీ ఆవిడొకటి తలిచిందని సామెత.

సరిగ్గా ఇంకో పది నిమిషాల్లో మా ఆవిడ ఆయన్ని తీసుకొని తిరిగి వస్తుందనగా, మా పిల్లలు ఆకలన్నారు. మా ఆవిడ లేదు. ఇంక నేనే లేచి రవ్వ దోశ పిండి తయారు చేసి పోస్తున్నా. కొంతసేపటికి వాళ్ళొచ్చారు. ఆయనతో పాటు వాళ్ళావిడ కూడా వచ్చింది. వాళ్ళతో రెండు నిముషాలు పరిచయాలయ్యిన తరువాత,  మా ఆవిడ లోపలికి వచ్చి "వాళ్ళకి కూడా దోశలు పోస్తావా? నేను మాట్లాడుతూ వుంటా" అంది.  నాకప్పుడు 'రెడీ' సినిమాలో ఒక సీను గుర్తొచ్చింది. ధర్మవరపు సుబ్రమణ్యాన్ని హీరోయిన్ జెనీలియా అడుగుతుంది "ఎలా వున్నారు?" అని. "ఎలా వుండకూడదని అనుకున్నానో అలా ఉన్నానమ్మా"  అనంటాడు ధర్మవరపు.

వాళ్ళకి కూడా మొదలెట్టి, ప్లేట్లలో పెట్టి ఇచ్చాను. నేనెప్పుడు రూములో వచ్చినా, ఆయన లేచి నుంచుంటున్నాడు. నేను ఫర్లేదని చెప్పినా వినలేదు. నేను వచ్చి వాళ్ళకి ఇచ్చినప్పుడల్లా వాళ్ళావిడ ఆయన వంక ఒక 'లుక్కు' వేసేది. ఆ చూపు అర్థం ఏమిటో చూసేవాళ్ళని బట్టి అర్థం చేసుకోవాలేమో. అందరూ దోశలు తిన్న తరువాత, కాఫీ తాగి మాట్లాడుతున్నారు (నాకు కాఫీ పెట్టడం రాదు, మా ఆవిడ చేసింది).  వాళ్ళావిడ నన్ను తెగ పొగిడేస్తోంది మా ఆవిడతో మాట్లాడుతూ. ఎన్ని పనులు చేస్తున్నారు మీ ఆయన, అసలు మీరు చాలా అదృష్టవంతులు,  మీది లవ్ మ్యారేజి కదా, అంతేలే అదీ ఇదీ అని. నేను హనుమాన్ చాలీసా వింటున్న హనుమంతుడి లాగా ఉబ్బిపోతున్నా. మా ఆవిడ వైపు కళ్ళెగరేశా 'చూసావా' అన్నట్టు. వాళ్ళతో 'మన జీవిత భాగస్వామి అన్నప్పుడు అన్నిట్లోనూ పాలు పంచుకోవాలండి. ఇవన్నీ నాకు మామూలే. అసలు మా ఆవిడ కొన్ని సార్లు ఆఫీసునుండి అలసిపోయి వస్తే, నేనే వంట అదీ చేసి, పిల్లల్ని బయట క్లాసులకి తీసుకెళ్ళి, అంట్లు తోమి, అన్నీ సర్ది చూసుకుంటా'. అవధుల్లేని డబ్బా కొట్టేసుకుంటూ, నాకు నేనే లోతైన గొయ్యిని  తవ్వుకుంటున్నానని ఊహించలేకపోయా.

ఆవిడ వాళ్ళాయన వైపు చూస్తూ, 'ఈయన అసలు సహాయం చెయ్యరండి. ఇక్కడ వుండే పద్ధతుల వల్ల మీరు ఆ మాత్రమైనా చెయ్యగలుగుతున్నారు" అనంది నిట్టూర్చి. ఇంకా ముందుకు వెళితే ఏమవుతుందోనని మా ఆవిడ టాపిక్ మార్చింది. కొద్దిసేపైన తరువాత వాళ్ళు వెళతామంటే దింపి వచ్చింది. అప్పుడు నేను తీసిన గోతిలో నన్ను నెట్టడం మొదలయ్యింది.

"ఏంటి ఇందాక మరీ కంట్రోల్ లేకుండా రెచ్చిపోయావ్?" అనడిగింది. "ఆ ఏదోలే, నేను చేసింది వాళ్ళకు నచ్చినట్టుంది కదా అని.." నసిగి జెర్రి లా జారుకోబోతుంటే "నువ్వు చెప్పిందే మనం చేస్తే?" అనంది.

"అంటే?"

"అంటే, ఒక వారం రోజులు నువ్వు వంట చెయ్యి. నేను పిల్లల్ని క్లాసులకీ వాటికీ తీసుకెళ్తా".

"వంట రోజూ చెయ్యడం అంటే నా వల్ల కాదు" అన్నా.

"నా వల్ల కూడా కాదు, మరి నేను చేస్తున్నా కదా?"

"దీని వల్ల నాకు లాభమేంటి?" అడక్కూడని ప్రశ్న అడిగి, అప్పటికే ఆలశ్యం అయిపోయింది అని గ్రహించా.

"నీకు లాభమని ఎవరు చెప్పారు? ఇది నాకు లాభం. వంట పని తప్పుతుంది."

"నేను చెయ్యనంటే?" ఇలా గోతులు తవ్వుకుంటూ వెళ్ళడంలో నేను దిట్ట.

"ఎందుకు చెయ్యవ్? చేస్తావు" అనంది.

"ఆహా...ఎలాగో సెలవిస్తారా?"

"ఇప్పుడు చెయ్యలా పిల్లలకి, నేను లేను కదా? అలాగన్నమాట".

పరిస్థితి అర్థం అయ్యింది. అంటే తను ఆఫీసు నుండి తాపీగా వస్తుందన్నమాట, ఈలోపు నేను వంటా అదీ చెయ్యాలన్న మాట. ఏదో అనబోయి ఒకసారి ఆలోచించాను. ఎప్పుడూ పిల్లల్ని నేనే తీసుకెళ్తా. ఆఫీసు నుండి ఇంటికి వచ్చిన తరువాత ఎంత సేపూ రోడ్ల మీదే తిరగడమే సరిపోతుంది. ఇదైతే కాస్తా ఇంట్లోనే వుంటూ, ఇళయరాజా పాటలు వింటూ, ఆడుతూ పాడుతూ చెయ్యొచ్చు. ఒకసారి ట్రై చేస్తే పోలా.

ఇలాంటి దిక్కుమాలిన ఆలోచన వచ్చి, సరేనన్నా. ఈ మధ్య వంటల ఫేసు బుక్కు గ్రూపు ఒకదాన్లో చేరా. చాలా ఈజీగా చెయ్యొచ్చనిపించింది ఆ వీడియోలు చూస్తే. అరటిపండు వలిచినట్లు ఎంత చక్కగా చూపారు? నేను Excel షీటు ఒకటి తయారు చేసుకొని, వారానికి ఒక మెనూ తయారు చేసి, ఏ రోజు ఏంకావాలో రాసుకుని, షాపింగ్ చేసి తెచ్చుకున్నా. తరువాత వీడియోలు బుక్ మార్క్ చేసుకొని, వాటిని రోజుని బట్టి క్రమంగా పెట్టి, ఇంక యుద్ధానికి సిద్ధమయ్యా.

అసలు ఇంత కట్టు దిట్టమైన ప్లానింగు, అవీ లేకుండా ఇంతకాలం వంట ఎలా చేస్తోంది మా ఆవిడ? అప్పుడప్పుడూ నేనూ వంట చేస్తా ఇలాగే ప్లానింగ్ తో. కాని ఒక వారం రోజుల పాటు ఎప్పుడూ చెయ్యలేదు (ఫ్యామిలీకి).

మొదటి రోజు. మొఘలాయ్ గోబీ, నాన్. మొదలెట్టా. సరిగ్గా వీడియో లో చూపినట్టే అన్నీ చేసా. అందులో లాగ రాలేదు కానీ, కొంచెం పర్లేదు. కనీసం చూడటానికి తినే పదార్థం లాగా వుంది. మా ఆవిడ వచ్చిన తరువాత చూపించి, గొప్పలు పోయా. సరే, అందరూ ఇంటికి వచ్చిన తరువాత, నాన్ వేడి చేసి ఇచ్చా. మా పిల్లలు ఒక ముక్క నంచుకొని, నోట్లో పెట్టుకొని "టూ సాల్టీ " అని అన్నారు. నేను అప్పటికీ తక్కువే వేసాను. మా ఆవిడని చెప్పమంటే, తను ఒక ముక్క తిని "ఉప్పులో గోబీ తక్కువైంది" అనంది.

దీన్నే సిక్స్త్ సెన్స్ అంటారేమో. ఆ గోబీ తో పాటు, ఎందుకో దాల్ ఫ్రై చెయ్యాలనిపించి చేసాను. అది పిల్లలకి ఇస్తే బాగుందన్నారు. ఇంక వాళ్ళు అదే తిన్నారు. మా ఆవిడ కూడా. ఇంక నాకు మిగిలింది ఉప్పు తో చెయ్యబడిన మొఘలై గోబీ. దాంట్లో పెరుగు వేసి, అన్నం చేసి, నానా హింస పెట్టి, ఏదో తిన్నా. అలా మొదటి రోజు గడిచింది.

మొదటి రోజుకి ఇచ్చిన షాకేమో, మా పిల్లలు రెండో రోజు నేను చేసింది (అవియల్) తినమన్నారు. బ్రతిమాలి, బామాలి ఏదో తినిపించా. పెరుగు తక్కువై, నీళ్ళు ఎక్కువై, అది తినడంకంటే, గ్లాసులో పోసుకొని తాగచ్చు. మజ్జిగకి తిరగమోత వేసినట్టుంది. ఇలా రెండో రోజు అయ్యింది.

మూడో రోజు ప్రాణాల మీద భయం పట్టుకుందేమో, పొద్దునే పిల్లలు ఇవాళ డిన్నరు బయట తిందాం అన్నారు. ఇవాళొక్కరోజు మళ్ళీ ఛాన్సు ఇమ్మన్నా. మా ఆవిడ కూడా పిల్లల అవస్థ చూడలేక ఈ రోజు మాత్రం సరైన తిండి తిందాం బయట అంది. అప్పటికే మొదటి రెండు రోజుల భోజనం ఇంకా మిగిలి, ఫ్రిజ్జులో మూలుగుతోంది. దాన్నేం చెయ్యాలి? సరే, ఇవాళ సింపుల్ గా సాంబారు చేస్తా అన్నా. చివరికి ఎలాగోలా ఒప్పించి, సాంబారన్నం చేసా. ఇంతకు ముందు చేస్తే తిన్నారు. ఇది నా సేఫ్ డిష్. తప్పయ్యే సమస్య లేదు.

ఎంతో శ్రద్ధ పెట్టి, ఒళ్ళు దగ్గరుంచుకొని చేశా. వాళ్ళు ముందు కొంచెం అనుమానించినా, రుచి చూసి, మిగతా రెండు రోజుల కంటే నయమనుకొని తిన్నారు. నేను ఊపిరి పీల్చుకున్నా.

మిగతా వారం కూడా చావు తప్పి కన్ను లొట్టపోయినంత పనయ్యింది వంటలో. ఇంక నిజాన్ని నిర్భయంగా ఒప్పుకొనే సమయమొచ్చింది.

ఆ రోజు రాత్రి పడుకోబోయే ముందు మా ఆవిడతో అన్నా "అంటే ఇప్పుడు....రేపటి నుండి నువ్వు చేస్తే మంచిదేమో?"

"వంట చేత కావట్లేదా?"

"ఆ ! ఎందుకు కావట్లా. కాకపోతే నా పద్ధతి మన పిల్లలు రోజూ తినలేరేమో? అందుకని నువ్వు చెయ్యి, నీకు అలవాటు పడ్డారుగా" అని కవరింగు ఇవ్వబోయా.

"ఓకే" అనంది.

మరీ ఇంత ఈజీగా నన్నెలా వదిలేసింది? ఎక్కడో అనుమానమొచ్చి అడిగా.

అప్పుడు చెప్పింది "సరే చెప్తా. పిల్లల్ని ఇలా రోజు తీసుకెళ్ళడం నా వల్ల కాదు. ఇంతకు ముందు హాయిగా పాటలు వింటూ వంట చేసేదాన్ని. త్వరగా అయిపోయి, టైము మిగిలి నా పెయింటుంగు, ఆర్టు చేసుకునేదాన్ని. వంట ఎంతసేపులే, నేను టక టకా చెయ్యొచ్చు. కాని ఇలా బయటకెళ్తుంటే, దాదాపు 3 గంటలు పోతోంది. వాళ్ళ క్లాసుల దగ్గర ఏమీ చెయ్యలేను. మునుపు కనీసం అందరం సరిగ్గా తినే వాళ్ళం, నా పని అయ్యేదీ".

"మరి నువ్వే కదా ఇలా చేద్దామన్నావ్?" అన్నా !

"అన్నాను, కానీ నీ వంట ఇంత దిగజారుతుందని అనుకోలేదు. నువ్వు అప్పుడప్పుడు చేస్తేనే మంచిది".

"అవును నా పని నేను చేస్తా, నువ్వు నీ పని చేసుకో".

"నా పనేంటో?"

"నేను చెప్తా" !

# Our Proud Sponsors

UNIFY Solutions Inc.

- Application Development
- Integrated Services Offerings
- ERP & CRM Practice
- Infrastructure & DBA Services
- Unify AppWorld

**Unify Solutions, Inc.**
4 West Rolling Crossroads, Suite #9
Catonsville, MD 21228
Phone: 410-455-5152 | Fax: 410-455-5153
www.unifysolutions.com

**Pikesville Dental Associates**

Dr. Sumanya V Rao, D.D.S
3635 Old Court Rd Suite# 510
Pikesville MD 21208

GENERAL DENTISTRY | COSMETIC DENTISTRY | IMPLANT DENTISTRY

New Patient Special
$79
Including Oral Exam, Bitewing X-Rays



PHILIPS ZOOM! WHITENING
$349
(After $50 mail in rebate)

Call Today (443) 898-6788

New Patients and Emergencies are Welcome

- Preventive Dentistry
- Digital X-rays
- Most Insurance Accepted
- Gentle Personalized Dental Care
- Honest & Fully Explained Treatment Options

www.pikesvilledentalmd.com
*Offer valid until Dec 1st 2018

- Oracle Applications Consulting
- SOA/BPM/Integration
- Enterprise Portal
- Information Management
- PeopleSoft Upgrade
- Health IT

## PACE Computer Solutions, Inc

10500 Little Patuxent Pkwy, Suite # 310, Columbia, MD 21044
**Phone:** (443) 539-0290
**Fax** : (443) 539-0292
**Email:** info.us@pace-solutionsinc.com

---

**JOHNSON KADAMKULATHIL**, REALTOR®
*The Bob Lucido Team of Keller Williams Integrity*

c: 443.558.6422
o: 410.465.6900
e: Johnson@BobLucidoTeam.com
w: BobLucidoTeam.com
@BobLucidoTeam

*9251 BALTIMORE NATIONAL PIKE, SUITE D*
*ELLICOTT CITY | MD | 21042*



---

CVATax
*Comilang & Varghese Associate*

301-910-6876

## CVATax

Comilang & Varghese Associates
Tax Preparation
*Federal & State Returns*
www.cvatax.com

---

CURIE LEARNING
*learning with the leader ...*

www.curielearning.com

- Pre-K , Kindergarten and Grade-1 Enrichment Program
- Grades 2-12 Enrichment Program
- Grades 2-12 Advanced Program
- PSAT / SAT / ACT / CO-GAT Courses
- English Writing Program

3240 Corporate Ct C,
**Ellicott City**, MD 21042
Phone : (443) 325-5298

13202 Executive Park Terrace,
**Germantown**, MD 20874
Phone : (443) 325-5298

---

SNEHA INDIAN CUISINE

6600 Baltimore National Pike, Catonsville, MD 21228
**Phone:** (443) 251-2187
info@SnehaIndianCuisine.com
http://www.snehaindiancuisine.com

# ఈ పెద్దోళ్ళున్నారే..



- రాజశేఖర్ చెరుకూరి

**సంవత్సరం: 1970**

"రంగా... నీతో ఒక విషయం చెప్పాలి" దిగులుగా అంది రాధ.

"ఏంటో చెప్పు. ఎప్పుడూ గల గల మాట్లాడే అమ్మాయి గారు ఇప్పుడు మాట్లాడటానికి కూడా పర్మిషన్ అడుగుతున్నారే.. " నవ్వుతూ అన్నాడు రంగా.

"మన విషయం మా ఇంట్లో చెప్పాను" అని మెల్లగా చెప్పడం ఆపింది.

అటువైపు నుండి రంగా మౌనంగా ఉండటంతో అడిగింది "ఏమన్నారో తెలుసుకోవాలని లేదా? "

"ఏమంటారు? నో అని చెప్పి ఉంటారు" తాపీగా అన్నాడు రంగా.

"అదేంటి.. నీకు ఏమీ బాధగా లేదా? " ఆశ్చర్యపోతూ అడిగింది రాధ.

"బాధ ఎందుకు? ప్రేమించిన ప్రతి వాళ్ళకు నిర్ణయం తీసుకునే ఇలాంటి రోజు రాక తప్పదు. దీనికి భయపడే వాళ్ళు నా దృష్టిలో అసమర్థులు. అటువంటి పిరికి వారు ప్రేమించనే కూడదు అని నా అభిప్రాయం." కుండ బద్దలు కొట్టినట్లు చెప్పాడు రంగా.

"ఇంతకీ కారణాలేమైనా చెప్పారా? లేక పెద్దరికం మత్తులో మూర్ఖంగా కుదరదన్నారా? " రాధ వైపు చూడకుండానే అడిగాడు రంగా.

"మన కులాలు ఒకటి కాదు... వేరే కులం వాళ్ళను పెళ్ళి చేసుకుంటే ముందు మా శవాల మీద నుండి నడిచి వెళ్ళి చేసుకో అని ఒంటి పై కిరసనాయిలు పోసుకున్నారు." అమాయకంగా చెప్పింది రాధ.

"దానికి నువ్వు కరిగిపోయి సరే అని చెప్పి ఇక్కడ నా ముందు వాపోతున్నావా? ఈసారి దగ్గరే ఒక అగ్గిపెట్టె ఉంచుకో. అలా చెయ్యగానే ఒంటి పైన ఒక అగ్గిపుల్ల గీసి విసిరెయ్యి. స్వాతంత్ర్యం వచ్చి ఇన్నేళ్ళయినా ఇంకా కులాలు మతాలు అని వేళ్ళాడే వాళ్ళకు ఇదే నా సమాధానం. " ఎగతాళిగా అన్నాడు రంగా.

"రంగా.. " బాధగా అరిచింది రాధ. "వాళ్ళు నన్ను కని పెంచిన తల్లిదండ్రులు. వాళ్ళ సమాధులపై నా భవిష్యత్తు నిర్మించుకోలేను. నన్ను దయచేసి మర్చిపో" అంది.

"వాళ్ళ సమాధులు నిన్ను భయపెడుతున్నాయి కానీ ... నేను ముద్దు పెట్టిన నీ బుగ్గపై మళ్ళీ ఇంకెవడో ముద్దు పెట్టబోతున్నాడు అంటే మాత్రం సిగ్గు అనిపించడం లేదా?" మొహమాటం లేకుండా అడిగాడు రంగా.

"నన్ను క్షమించు రంగా.. నేను చేసేది కరెక్టని నేను చెప్పడం లేదు. కానీ నాకు ఇంతకు మించి దారి కనపడటం లేదు. నీకు మంచి భార్య రావాలని కోరుకుంటున్నాను." నిస్సహాయంగా అంది రాధ.

"నీ నీర్ణయం నువ్వు తీసుకున్నాక ఇంక చేసేదేముంది. ప్రేమికుల్లో ఎవరు బలహీనమైనా ప్రేమ అంతమయినట్లే. అయినా నీ అభిప్రాయాన్ని గౌరవిస్తున్నాను. ఎక్కడ ఉన్నా సుఖంగా ఉండు. నీకు ఏ కష్టం వచ్చినా ఒక ప్రేమికుడిగా కాకపోయినా ఒక స్నేహితుడిగా నేను ఎప్పుడూ ఉంటానని మర్చిపోకు" అని నిష్క్రమించాడు రంగా.

"రంగా.. నీ ప్రేమను జీవితాంతం పొందలేకపోవడం నా దురదృష్టం" అని మనసులో మూగగా రోదించింది రాధ.

## సంవత్సరం: 1994

"నిన్నటి నుండి కాల్ చేస్తున్నా. ఫోన్ తియ్యడం లేదే?" అన్నాడు ఒకింత అసహనంగా రంగారావు.

"లాండ్ లైన్ చెడిపోతే, బాగు చేయించేసరికి లేట్ అయ్యింది.... ఇంతకీ ఏంటీ సంగతి?" ఆరాగా అడిగింది రాధాకుమారి.

"మా వాడు కూడా నన్ను మోసం చేశాడు" కంప్లైంట్ లా చెప్పాడు రంగారావు.

"ఏమయ్యిందేమిటి? మా వాడు "కూడా" అంటే నిన్ను ఇంకా ఎవరు మోసం చేశారు?" అర్థం కాక అడిగింది రాధాకుమారి.

"అవును తమరికి అసలు ఏమీ తెలియదు. 1970 లో ఏమి జరిగిందో మర్చిపోయావా?" గతాన్ని గుర్తు చెయ్యడానికి ట్రై చేశాడు రంగారావు.

"అబ్బ... జరిగిపోయిన సంబడం గురించి ఇప్పుడు ఎందుకు? నేనేదో మీ చిన్న నాటి స్నేహితురాలని మీ ఆవిడ అనుకుంటుంది. అందుకే మనం కనీసం ఫోన్ లో అన్నా మాట్లాడుకోగలుగుతున్నాం. ఆవిడ ఇవన్నీ వింటే బాగోదు. ఇంతకీ ఏమి జరిగిందో చెప్పండి."

"ఇంకేమవ్వాలి? మంచి వాడు .. మంచి వాడు... అని అనేవాడినా? నేను ఎంత చెబితే అంతే అని చెప్పే వాడినా? పై చదువులకు అమెరికా వెళ్తానంటే అమెరికా పంపించాను. చివరికి వాడు ఎవరో తెల్ల అమ్మాయిని ప్రేమించాను అని చావు కబురు చల్లగా చెప్పాడు. పైగా మా ఆవిడకి ఈ విషయం సంవత్సరం కిందే తెలుసునట. జీవితం మొత్తం కష్టపడి పెంచితే చివరికి వీడు చేసే గొప్ప పని ఇదేనా? " తన బాధ అంతా వెళ్ళగక్కాడు రంగారావు.

"ఓ అదా నీ బాధకి కారణం..." తాపీగా అంది రాధాకుమారి.

"ఏంటి నీకు అంత చిన్న విషయం లా ఉందా? అంతేలే ఇదే నీ కూతురికి జరిగితే తెలిసేది." చిరాకు ప్రదర్శిస్తూ అన్నాడు రంగారావు.

"సరే, ఇంతకీ ఏమి చేద్దాం అనుకుంటున్నావ్?" ఆరాగా అడిగింది రాధాకుమారి.

"ఇంక..వాడికీ నాకు సంబంధం లేదని చెప్పాను. నా ఆస్తిలో వాడికి చిల్లి గవ్వ కూడా ఇవ్వను. మొత్తం చిన్న కొడుకు పేరు మీద రాసేస్తా అని చెప్పా" ఆయాసం ఆవేశాన్ని అధిగమిస్తుండగా చెప్పాడు రంగారావు.

"మరి అప్పట్లో మా నాన్న కూడా ఇలానే కోపం ప్రదర్శిస్తే మీరేమన్నారో గుర్తు ఉందా?" గతాన్ని తవ్వుతూ అంది రాధాకుమారి.

"మన కులాలు వేరయినా మనం అంతా భారతీయులం కాదా? తెలుగు వాళ్ళం కాదా?? మరీ పరాయి దేశం అంటే మన సాంప్రదాయం ఏమి కాను?" తన మాటలను సమర్థించుకుంటూ అన్నాడు రంగారావు.

"మరి అంత విశాల హృదయం ఉన్నవాడివి.. మానవతా దృష్టితో చూస్తే నీ కొడుకూ, ఆ తెల్ల అమ్మాయి ఇద్దరూ మనుషులే కదా? ఈ కాలంలో ఇవన్నీ సహజం అయిపోయాయి." శాంత పరచడానికి ప్రయత్నిస్తూ అంది రాధాకుమారి.

"ఏదో సలహా ఇస్తావనుకుంటే సమయం వచ్చింది కదా అని నీతులు మొదలుపెట్టేశావా? ఇది వినటానికి కాదు నీకు ఫోన్ చేసింది." ఫోన్ ఠపీమని పెట్టేశాడు రంగారావు.

## సంవత్సరం: 2000

"హలో !! ఫోన్ చేసి 6 నెలలు దాటిపోయింది. ఏమయిపోయావు?" చాలా రోజులకి ఫోన్ చేసిన రాధాకుమారిని అడిగాడు రంగారావు..

"నీకేమిటి .. ఇద్దరూ మగ పిల్లలే.. ఏ ఇబ్బందీ లేదు. ఇద్దరు ఆడపిల్లల్ని నేను ఒక్కదాన్నే చూసుకోవాలి. నీకేమి తెలుసు ఆ బాధ?

"సరేలే మన బాధలు చెప్పుకోవడానికేగా ఇలా ఫోన్ చేసుకునేది. ఇంతకీ విషయం ఏమిటో చెప్పు. ఇన్ని రోజుల తరువాత చేశావంటే పెద్ద విషయమే అయి ఉంటుంది" అన్నాడు రంగారావు.

"మా చిన్న కూతురు ప్రేమ వ్యవహారం తలనొప్పిగా మారింది" ఏడుస్తూ చెప్పింది రాధాకుమారి.

"ఏమయ్యింది? వేరే కులం వాడిని ప్రేమించిందా?" ఆరాగా అడిగాడు రంగారావు.

"నీకు అంతకు మించి ఆలోచనలు రావా?" కోపంగా అడిగింది రాధాకుమారి.

మరి ఏమిటి ఇబ్బంది? అర్థం కాక అడిగాడు రంగారావు.

అబ్బాయి ఏదో వ్యాపారం చేస్తాడంట. పెద్దగా చదువుకోలేదు. నాకు అలాంటి సంబంధం ఇష్టం లేదు. నన్ను కూడా మా నాన్న బాగా ఆస్తి ఉంది, వ్యాపరంలో బాగా రాణిస్తున్నాడు అని పెద్దగా చదువు లేకపోయినా మా ఆయనకి ఇచ్చి కట్టబెట్టాడు. కొన్నాళ్ళకే బళ్ళు ఓడలు అయ్యాయి. ఆయనకి చదువు లేకపోవడం వల్ల సరైన ఉద్యోగం కూడా చేయలేకపాయ్యారు. నేనే ఏదో తంటాలు పడి ప్రైవేటు ఉద్యోగాలు చేసి పిల్లల్ని బాగా చదివిస్తుంటే ఆయన తాగి తందనాలు ఆడుతూ ఇల్లు పట్టించుకోవడం మానేసి మమ్మల్ని నరక యాతనకి గురి చేశారు. అది చిలికి చిలికి చివరకు విడాకుల దాకా వెళ్ళింది. పెద్ద కూతురికి పెళ్ళి చెయ్యటానికి ఎన్ని తంటాలు పడ్డానో నాకే తెలుసు. ఇప్పుడు మళ్ళీ నా చిన్న కూతురు ఎవరినో వ్యాపారంలో బాగా సంపాదించిన వాడిని చేసుకుంటాను అంటుంది. నేను బాగా చదువుకున్న వాడికే నా కూతురిని ఇవ్వాలని నిశ్చయించుకున్నాను.

"మరి ఇప్పుడు ఏమి చేద్దాం అనుకుంటున్నావు?" అయోమయంగా అడిగాడు రంగారావు.

"నా కూతురి ప్రేమను మర్చిపొమ్మని చెబుతాను" అని ఖరాఖండీగా చెప్పింది రాధాకుమారి.

రాధాకుమారి ఒకసారి అనుకున్నాక తన నిర్ణయం మార్చుకోదు అని తెలుసు గనక ఏమీ పాలుపోక నిట్టూర్చాడు రంగారావు.

## సంవత్సరం: 2025

"ఏంటి రంగయ్యా.. నీరసంగా మాట్లాడుతున్నావ్?" ఆయాస పడుతూ అడిగింది రాధమ్మ.

"పెద్ద కష్టం వచ్చి పడింది" దగ్గుతూ చెప్పాడు రంగయ్య.

"ఏమయ్యిందేంటి" సాగదీస్తూ అడిగింది రాధమ్మ.

"మా అబ్బాయి కాల్ చేశాడు అమెరికా నుండి. చాలా బాధపడుతూ చెప్పాడు నా మనవడి ప్రేమ గురించి." దాదాపు ఏడ్చినంత పని చేస్తూ చెప్పాడు రంగయ్య.

"అవునా... అమెరికాలో కూడా ఈ ఇబ్బందులు తప్పడం లేదా? ఈ కాలం పిల్లలు మరీ మితిమీరిపోయారు. చూడగానే లవ్వు, రోజుకో అమ్మాయితో తిరగటం... అబ్బో ఆ పేపర్లు, టీవీలు చదవడమే మానేశా. ఇంక సినిమాల సంగతి సరేసరి. అప్పుడప్పుడూ టీవీ లో వేసే పాత సినిమాలు, విశ్వనాధ్ గారి సినిమాలు, బాపు గారి సినిమాలు చూసినవే చూస్తూ గడిపేస్తున్నా."

"ఇంతకీ ఏమంటాడు మీ అబ్బాయి? మీ మనవడి ప్రేమను ఒప్పుకోనూ అంటాడా? "

"అమ్మో ఎలా ఒప్పుకుంటాడు? అది జరిగే పనేనా? "

"అదేంటీ అలా అంటావ్? అమెరికా అమ్మాయిని ప్రేమించాడా ఏమిటి? అయినా రెండు తరాలుగా చూస్తున్నాం కదా. మన పెద్దవాళ్ళూ, మనమూ పెద్దరికం వహించి చేసిన పెళ్ళిళ్ళు ఏమాత్రం గొప్పగా ఉన్నాయి? పైగా మనం వాళ్ళకి నచ్చిన వాళ్ళకి ఇచ్చి పెళ్ళి చేయలేదన్న కోపం మన మీద జీవితాంతం ఉంటుంది. ఆ పాపం మనకెందుకు? మీ అబ్బాయికి ఎలాగోలా నచ్చచెప్పి మీ మనవడికి నచ్చిన వాళ్ళకి ఇచ్చి పెళ్ళి చేయమని చెప్పు. ఈ రోజుల్లో అందరూ ఎవరి చదువుకి తగ్గ ఉద్యోగం వాళ్ళు చేసుకుంటూ పోతున్నారు. కాబట్టి కులమతాలు, ఐశ్వర్యం వంటి తారతమ్యం ఏమీ చూడటం మంచిది కాదు. మనం చేసిన తప్పులే మళ్ళీ మన తర్వాతి తరం మీద చెయ్యడం మంచిది కాదు.

"అది నా కంఠంలో ప్రాణం ఉండగా జరగదు" ఆవేశపడుతూ అన్నాడు రంగయ్య.

"నీకు వయసుతో పాటు చాదస్తం పెరిగినట్లుంది. మనం ఇంకా ఎన్నాళ్ళు ఉంటాం? మీ అబ్బాయికి చెప్పి ఎలాగోలా ఈ పెళ్ళి జరిగేట్లు చూడు. లేకపోతే ఇంకోసారి మనం తప్పు చేసినట్లు అవుతుంది.. పశ్చాత్తాపంగా అంది రాధమ్మ.

"ఇది జరిగే పని కాదు" గట్టిగా అన్నాడు రంగయ్య.

"ఎందుకు జరగదు?" రెట్టించింది రాధమ్మ.

"నాకు నా మనవడు ఎలాంటి అమ్మాయిని చేసుకున్నా అభ్యంతరం లేదు"

"మరి అయితే మీ అబ్బాయికి ఏమన్నా అభ్యంతరాలు ఉన్నాయా"? అర్ధం కాక అడిగింది రాధమ్మ.

"మా అబ్బాయికి కూడా ఎటువంటి పట్టింపులు లేవు. మా మనవడు ఏ అమ్మాయిని చూపించి చేసుకుంటానన్నా సరే అంటాడు" మళ్ళీ అన్నాడు రంగయ్య.

"మరి ఎవరితో ఇబ్బంది? మీ కోడలికి ఇష్టం లేదా" తలపట్టుకుంటూ అడిగింది రాధమ్మ.

"కాదు మా కోడలికి కూడా మా మనవడికి ఇష్టమైన అమ్మయినే ఇచ్చి చేద్దాం అని ఉంది" అన్నాడు రంగయ్య.

"నాకు ఈ టెన్షన్ భరించే ఓపిక లేదు. మరి ఈ పెళ్ళికి వచ్చిన కష్టం ఏంటో చెప్పు"

"పాతిక సంవత్సరాలు కూడా లేని మా మనవడు ఒక అమ్మాయిని కాదు... పెళ్ళి అయి ఇద్దరు పిల్లలు ఉన్న ముప్పై ఎనిమిదేళ్ళ విడాకులు తీసుకున్న మహిళను చేసుకుంటాను అంటున్నాడు. ఏదో చర్చిలో పరిచయం అయ్యిందట".

"అవునా" ఆశ్చర్యంగా అంది రాధమ్మ.

"కలికాలం కాకపోతే... మంచిగా చదువుకుని ఇదేం పోయే కాలం.. మనం అందరం కలిసి ఈ పెళ్ళి ఎట్లా అయినా ఆపాలి" తన ఓటు కూడా వేస్తూ అంది రాధమ్మ.

# Our Proud Sponsors






## Aparajitha Bhamidipati

**Agent**

New York Life Insurance Company
95 – 25 Queens Blvd, 4th Floor
Rego Park, NY 11374
M 908 812 4637 B 718 286 1066
F 718 286 1001
abhamidipati@ft.newyorklife.com
www.newyorklife.com

# Our Proud Sponsors




**COLD STONE CREAMERY**

10101 Twin Rivers Rd
Columbia, MD 21044
Phone No: 443-545-5401
Landmark: Columbia Town Ctr(Across Columbia Mall)

KC ACCOUNTING & TAX SERVICES

Madhavilatha Chintalapati
Certified Public Accountant
Madhavi@kcaccountingtax.com
(410) 988-7408


K C Accounting & Tax Services

7109 Samuels Lane
Elkridge, MD 21075
Fax: (410) 558-6393

GODAVARI
*Truly South Indian*

**Godavari**
9011 Gaither Rd,Gaithersburg, MD 20877
**Phone**: 301-977-8600
**Email**: md@godavarius.com

# తైలవర్ణ చిత్రాలు








ఈ చిత్రాలను చూడగానే జీవం ఉట్టిపడుతున్నాయి కదూ..ఇవి ఇంటర్నెట్ లో నుండి డౌన్‌లోడ్ చేసినవి కాదు సుమా...ఇవి స్వయానా మన TAM సభ్యురాలు వైద్య వరద గారు తన స్వహస్తాలతో గీచిన (జీవం పోసిన) చిత్రాలు. ఇంకెందుకు ఆలశ్యం...ఈ కళాకారిణి ప్రతిభకు జేజేలు చెబుదామా...? ముందు ముందు మరెన్నో మంచి చిత్రరాజాలు గీయాలని TAM మనస్ఫూర్తిగా కోరుకుంటుంది.



# సహాయం - సంతోషం

అన్ని అవయవాలు ఉండటం తమ హక్కుగా అందరూ భావిస్తారు. కానీ ఆ హక్కు ఒక జీవితకాలం అందని పండుగా, ఒక నెరవేర్చుకోలేని కలగా బ్రతికే అభాగ్యులు సమాజంలో చాలా మంది ఉంటారు. అలాంటి వారిని కళ్ళతో మాత్రమే చూస్తే మనుషులం మాత్రమే అవుతాం. కానీ మనసు పెట్టి చూస్తే మానవత్వం ఉన్నవారం అవుతాం. కన్న వారి అవగాహన లోపమో, విధి శాపమో తెలియదు. వారు అందరిలా ఆనందంగా బ్రతకలేరు. కొందరికి పుట్టుకతోనే వైకల్యం... మరికొందరికి ప్రమాదవశాత్తు కలిగిన దురదృష్టం. మానసికంగా ఎంత దృఢంగా ఉన్నా శారీరక వైకల్యం వారి పురోగతిని శాసిస్తుంది అనేది ఒప్పుకోవలసిన సత్యం. వీటికి తోడు పేదరికం తోడయితే ఇక ప్రతి రోజూ జీవితం అంతులేని ఒక పెద్ద ప్రయాణమే. అటువంటి వారికి చేతనయిన సహాయం చేసి వారిలో ధైర్యాన్ని నింపి, జీవిత పోరాటంలో ఇది ఒక భాగమేనని .. వారిలో ఊపిరులూదే ప్రయత్నం చెయ్యడం మన కనీస ధర్మం. డిసెంబరు 3, 2018 న అంతర్జాతీయ దివ్యాంగుల దినోత్సవాన్ని పురస్కరించుకుని విజయనగరం జిల్లా బొబ్బిలిలో జరిగిన కార్యక్రమంలో "అభిమాని ఛారిటబుల్ సంస్థ" వారితో కలిసి తెలుగు అసోసియేషన్ ఆఫ్ మేరీలాండ్ వారు 8 మంది దివ్యాంగులకు మూడు చక్రాల సైకిళ్ళు ఇచ్చి ప్రోత్సహించారు. బొబ్బిలి రాజు వంశస్థులైన బేబినాయన చేతుల మీదుగా జరిగిన ఈ కార్యక్రమంలో సహాయం పొందిన దివ్యాంగులందరూ మాటల్లో వ్యక్తీకరించలేని అనుభూతి పొందారు. ఇక తాము కాళ్ళు, చేతులు సరిగా లేవని ఒకే చోట ఉండాల్సిన అవసరం లేదని తాము కూడా అందరిలా తిరుగుతూ పని చేసుకోవచ్చని సంతోషం వెలిబుచ్చారు. ఈ కార్యక్రమానికి ధన సహాయం చేసిన TAM సభ్యులందరికీ పేరుపేరున "అభిమాని" సంఘం అధ్యక్షులు రెడ్డి రాజగోపాల నాయుడు గారు హృదయపూర్వక ధన్యవాదాలు తెలియజేశారు.







Y2 ACADEMY TEST PREP
www.y2academy.com

Impact of Y2 Academy
SAT & ACT
★★★ SCORE GUARANTEE PROGRAM ★★★

SAT
At least 320pt. up or
Minimum 1520pt.
Score Guarantee

ACT
At least 6pt. up or
Minimum 34pt.
Score Guarantee

Y2 Hydrid Study System
Teacher's Lecture in Class + Online Study at Home = Best Result Guarantee

2018 SAT WINTER Semester
SAT Score Guarantee Program
For College Board 2019 March Test Prep
12/22/18 ~ 3/02/19 9 AM - 5 PM
9 Days in Dec. & 9 Days in Jan, Feb, Mar.

Summer 2019 Batch
$500 OFF
Expires: 12/31/2018

2019 SAT / ACT SPRING Semester
ACT/SAT Score Guarantee Program
For : SAT College Board 2019 May & June Test
For : ACT June & July Test
1/15 ~ 5/18 (18 Class Days, 9 AM - 5 PM + extra SAT Tests)

2019 SAT / ACT SUMMER Semester
Course 1
ACT/SAT Score Guarantee Program
For : SAT College Board 2019 August & October Test
For : ACT September & October Test
6/29 ~ 10/26 (18 Class Days, 9 AM - 5 PM PM + extra SAT Tests)

Course 2
ACT/SAT Score Guarantee Program
For : SAT College Board 2019 August & October Test
For : ACT September & October Test
7/31 ~ 10/26 (18 Class Days, 9 AM - 5 PM + extra SAT Tests)

CHANTILLY 703-828-4877
ELLICOTT CITY 443-574-5249

Telligen Tech
Information Technology Services

- ✓ Data Warehousing
- ✓ Application Development
- ✓ Project Management
- ✓ Business Intelligence
- ✓ Identity and Access Management

**Telligen Tech**
2740 Airport Drive, Suite 190, Columbus OH 43219
Phone: (614) 934-1554 | Fax : (614) 934-1001
http://www.telligentech.com

KIDDIE ACADEMY®
EDUCATIONAL CHILD CARE

Mamatha Dasari
9845 Greenbelt Rd, Lanham, MD 20706
Phone: 240-241-4925 | Cell: 443-765-8382
http://KiddieAcademy.com/lanham

# తెలుగు వెలుగు



- సుపాణి

మాటాడు నప్పుడు మాధుర్య మొసగును
తేటతెల్లమైన తెలుగు భాష.
యువత రక్తము పొంగి ప్రవహించు నదులుగా
యెలుగెత్తినట్లైన తెలుగు జాతి.
చవులూరగాజేయు చక్కని రచనలు
వెలికి దెచ్చునుండు తెలుగు కైత
శాంత్యహింసల ధర్మ చక్రమ్ము నడపును
చేతనత్వము గల్గి తెలుగు తీవి.

శీల సంపద బొల్చును శిష్ట నారి
ధర్మ సూత్రాలు పాటించు తెలుగు జగతి
లలిత కళలను పోషించు లక్ష్య సిద్ధి
తెలుగు వెలుగుల భావ తేజస్సు ఘనము

[౭] వేదశాస్త్రవిధులు వివరించు యొజ్జగా
వెలుగుచున్న భాష తెలుగు భాష
నీతినియమాలను నేర్పించు నేర్పుగా
తెలుగు శతకరచన దీటుగాను
ప్రణయానురాగాలు ప్రశమించురీతిగా
భావకవితలువెలసి పాటుబడెను
లలితభావములతోడ లావణ్యసిరులిచ్చె
కోమలత్వముగల్గు కొమ్మ తెలుగు

భావసంపదలున్న భాషలు వెలుగొందు
భాషవెలుగుచోట బ్రదుకు జాతి
జాతిబదుకుటన్న జగతికిమేలురా
తెలిసినడుచుకొనుము తెలుగువాడ

[3] ఆదికవి నన్నయ్య ఆదికావ్యముదెచ్చి
భాషయజ్వగ కీర్తి బడసినాడు
తిక్కనా మాత్యుడు తీయందనముతోడ
హరిహరాద్వైతము నాదరించినాడు
పోతన పెద్దన్న పినవీరభద్రుడు
కావ్యరచనలుజేసి ఘనతకెక్కె
అష్టదిగ్గజకవులెల్ల ఆదరభావాన
సాహిత్యసేవలో సంద్రమైరి
తెలుగుతల్లికివిలువైన మాలలల్లి
శ్రీనాధుడు గొప్ప శేముషాయె

హద్దులేలమనకు ఆర్ద్ర హృదయముండ
మనసుగొప్పదౌట మనకు హితము
భాషపట్ల గౌరవ భావమ్ము కలిగిన
ఎదురు గలదె మనకు ఎందునైన

మేరీలాండ్ తెలుగు సంఘం TAM TELUGU ASSOCIATION OF MARYLAND

# పుష్ప నీరాజనం

- దేవకీనందన్



పదహారు వన్నెలను పరిమళమ్ముల నింపి
పరువంపు హొయలకు పసిడి మెరుగులనద్ది
ప్రకృతికాంత ఒడిని పరవశమ్మున ఒదిగి
చిరుగాలి పలుకులకు పులకరించగ మది
విరిసితిమి పూలమై మీ కానందమీయగా

పసిడి రంగులు మాకు అందాలనద్దగా
వెన్నెలల కాంతులు వేయి వన్నెలనీయ
ప్రకృతి పచ్చదనాలు పూల తొడిమల దాగ
పిల్లగాలుల పాట ప్రణవనాదమ్ముగా
తొలకరిజల్లులే మాకు ముత్యాల ముక్కెరలై

కరుణ నిండిన మీ కనులు కాచగా మమ్మెప్పుడు
సహృదయులై మీరు సౌరభమ్ముల దీవించ
మరులు గొలిపే విరులమై మధురోహలిత్తుము
మనోల్లాసమిచ్చు మహద్భాగ్యమ్మునందెదము
పుష్పహాసమ్మునందించి పొంగిపోయెదము
అందుకొనరే యానంద నీరాజనములన్

**Meaning:**

The flowers are expressing their feelings. We blossom with beautiful colors and fragrances.


The rain drops shine on us as pearls and golden colors mixed with the moonlight gives a shining hue.

We request you to protect us with your kindness, and for that we give you great memories and dreams. We are happy to serve you with our smiles. Accept our respects.

# TAM Patrika Crossword

Please send your answers to tampatrika@tamaryland.org with-in 30 days after the release date of TAM Patrika.

- Answers received after 30-days of TAM Patrika release will not be considered.
- Participants must be of Telugu origin residing in Maryland, USA.
- Please encourage your kids to work on this.
- First 3 winners will be given a 10-dollar gift card each.
- Who ever sends the correct answers earlier to the above mentioned email address will be considered as winners.
- If no one answers all the questions correctly, winners will be decided based on most number of correct answers.
- TAM Patrika reserves the right to select the winners.
- Any questions related to this can be sent to **tampatrika@tamaryland.org.**




**ACROSS:**

1. 2017 Oscar Best Picture (9)
5. Move Forward by dragging body (5)
6. Unpaved Lane (5)
8.Widely Honored (6)
10.Slang of a Language (5)
11.Study of Sound (6)

**DOWN:**

2.Not a Copy (8)
3.Drink of Gods (6)
4. Empty Space (6)
7. Events in Successive Years (6)
9.Flourescent Light (4)

# నా ఉబర్ అనుభవాలు

(మూడవ భాగం)



- బిందు తాడివాక

ఆఫ్రికన్ అమెరికన్లు ఎక్కువుండే ఏరియాలో ఒక తెల్లాయన కారెక్కాడు. ఎక్కుతూనే కలివిడిగా మాట్లాడటం మొదలెట్టాడు.

"మీరు Uber ఎన్నాళ్లనుంచి డ్రైవ్ చేస్తున్నారు?" దాదాపు ఎక్కిన ప్రతివారూ అడిగే ప్రశ్న.

"రెండు నెలలయింది." చెప్పాను.

"Do you like it?"

"Ya, I love it." నాకు డ్రైవ్ చెయ్యటం ఇష్టమనీ, ఇంకా రకరకాల మనుషులను కలిసే అవకాశం ఉన్నందువల్ల ఈ పని చాలా ఆసక్తికరంగా అనిపిస్తుందని చెప్పాను.

ఆయన నా ఉబర్ సంపాదన గురించి అడిగాడు. పెద్దగా డబ్బులు రావని, నేను పార్ట్ టైమ్ మాత్రమే చేస్తానని చెప్పాను.

"What is your original job?" అడిగాడాయన.

నేను చెప్పలేదు. ఒకప్పుడు నా అసలుద్యోగం ఏమిటనేది అందరికీ చెప్పేదాన్ననీ, తర్వాతర్వాత చెప్పకపోవటం మంచిదనిపించి చెప్పటం మానేసానని చెప్పాను.

"You must be a Doctor!"

"I wish I were a Doctor!" నవ్వుతూ అన్నాను.

"You must be an Engineer!"

నేను మాట్లాడలేదు.

"Are you single or married?"

"Neither!" నేను భర్త నుంచి విడిపోయానని, ఇంకా డైవర్సు తీసుకోలేదని చెప్పాను.

"Me too the same!"

ఆయన కూడా అంతేనట. భార్య నుంచి విడిపోయాడట కానీ ఇంకా డైవర్సు తీసుకోలేదట. ఆయన సంవత్సరం పాటు డేటింగ్ చేసి పెళ్లిచేసుకున్నాడట. పెళ్లైన నాలుగు నెలలకే ఆయన భార్య తాను సంతోషంగా లేనని, ఈ పెళ్లి ఒక పొరపాటనీ, తనకి డైవర్సు కావాలని అడిగిందట! నాకు అయ్యో పాపమనిపించింది ఆయన్ని చూసి!

"Are you seeing someone right now?" నన్నడిగాడాయన.

లేదని చెప్పాను. మన మొహానికి అంత సీను కూడా!

"Doesn't it get lonely, sometimes?" సున్నితంగా అడిగాడు.

నేను ఒక్క క్షణం మాట్లాడలేదు. నా కళ్లు కొద్దిగా చెమర్చాయి... కానీ వెంటనే సర్దుకున్నాను.

ఒంటరిగా ఎందుకనిపించదు, తప్పకుండా అనిపిస్తుందని చెప్పాను.

"You want to have my phone number?"

"Phone number?!"

అర్థం కాలేదు నాకు.

“Ya, maybe we can meet for a coffee, sometime!”

నా గుండె ఒక్కసారిగా ఝల్లుమంది. మనసు కేరింతలు కొట్టింది. ఎగిరి గంతెయ్యాలనిపించింది. నా జీవితంలో మొట్టమొదటిసారి ఒకతను నన్ను డేట్ కి పిలుస్తున్నాడు!

కష్టపడి తమాయించుకున్నాను. “No, I don’t want to have your phone number!” నవ్వుతూ, తలకాయ అడ్డంగా ఊపుతూ చెప్పాను.

మనసుకి ఆనందంగానే ఉంది గానీ, ఉన్న నిజమేమిటంటే, నేను Uber Driver ని, ఆయన Rider. ఇంకో ఐదు నిమిషాల్లో నేను ఆయన్ని వెళ్లవలసిన చోట జాగ్రత్తగా దించాలి. ఆ తర్వాత ఆయన నాకిచ్చే రేటింగ్ బాగుండాలి.

డ్రైవింగ్ మీద concentrate చేసి, మెల్లగా ఆయన్ని మళ్లా మామూలు కబుర్లలోకి దించేసాను. ఆయనకి ఈ పెళ్లికి ముందు ఇంకొక పెళ్లి కూడా చెడిపోయిందట! ఆ పెళ్లి లో ఆయన భార్య ఆయన్ని కొట్టేదట! నాకు నమ్మబుద్ధి కాలేదు!

ఆయన దిగే చోటు త్వరగానే వచ్చేసింది.

“Are you sure you don’t want to have my phone number?” ఇంకా దిగలేదాయన.

“No...” నవ్వుతూ చెప్పాను.

“Don’t be shy...!”

చిన్నగా మళ్లీ నవ్వాను.

అయ్యో! మర్యాద పూర్వకంగా నవ్వుతుంటే ఆయనకది సిగ్గు అనిపిస్తోంది!

“Don’t forget to give me 5-star rating!” ఆయన దిగుతుండగా చెప్పాను.

“Sure.” ఆయన వెళ్లిపోయాడు.

నేను తర్వాతి రైడర్‌ని pick చేసుకోడానికి బయలుదేరాను.

★★★★ ★★★★ ★★★★ ★★★★

మా ఊరు ఎలికాట్ సిటీ నుంచి Trip Request వచ్చింది, ఒక single family home నుంచి. నేను వెళ్లి కారాపగానే పంజాబీ డ్రెస్ వేసుకున్న ఒక దేశీ పెద్దావిడ లోపలి నుంచి మెల్లగా వచ్చింది.

"బిందూ నువ్వేనా?"

నవ్వుతూ తలాడించాను.

"5 minutes wait చెయ్యి. వాళ్లొస్తారు." అని చెప్పి లోపలికి వెళ్లిపోయింది.

రెండు నిమిషాల తర్వాత ఒక దేశీ పెద్దాయన, ఒక తెల్లావిడ బయటకి వచ్చారు. వాళ్లిద్దర్నీ దేశీ పెద్దావిడ దగ్గరుండి కారులో కూర్చోపెట్టి, కారు తలుపులు వేసింది.

నేను బయలుదేరాను. గంటసేపు ప్రయాణం.

తెల్లావిడ వయసు నలభై ఉండొచ్చు. పెద్దాయన వయసు అరవై పైన ఉంటుంది. బయలుదేరిన నిమిషంలోపే ఇద్దరూ వాళ్లతో పాటు తెచ్చుకున్న మందు సీసాలు తెరుచుకుని తాగడం మొదలెట్టారు. "అబ్బా...!" మనసులోనే బాధతో విసుక్కున్నాను. కారులో తెరిచిన మందు సీసాలు ఉంచడమే తప్పు. వీళ్లు ఏకంగా తాగేస్తున్నారు! "దేవుడా! నా కారు ఏ కాపు కంటా పడకుండా చూడు తండ్రీ!"

వీళ్ల గొంతులు వింటుంటే నా కారెక్కక ముందు నుంచే తాగుతున్నట్టున్నారు. నా కారులో కంటిన్యూ చేస్తున్నారంతే. భగవంతుడా..! ఎంత గింజుకున్నా చేయగలిగిందేమీ లేదు కాబట్టి, వాళ్ల కబుర్లు వినటం మొదలెట్టాను... దేశీ పెద్దాయన ఒక డాక్టరు. తెల్లావిడ నర్సు. ఇద్దరూ ఒకే హాస్పిటల్ లో చాలా కాలంగా కలిసి పని చేస్తున్నారు. వీళ్లని దగ్గరుండి కారెక్కించిన దేశీ పెద్దావిడ, డాక్టరుగారి భార్య.

డాక్టరుగారు, నర్సుగారు ఆపకుండా మాట్లాడుకుంటున్నారు... వాళ్ల హాస్పిటల్ గురించి, co-workers గురించి, పేషెంట్ల గురించి, డాక్టరుగారి కుటుంబం గురించి, ఆయన భార్య బీనా గురించి... డాక్టరుగారి భార్య ఆయనను మొదట్లో ఇండియాలో ఇన్వెస్ట్ చెయ్యనియ్యలేదట. దానివల్ల ఆయన చాలా నష్టపోయాడట! ఆవిడ చాలా కాలం అనారోగ్యానికి గురయిందట! అప్పుడు ఆమె ఆపరేషన్లతో, ఆమెతో తాను ఎన్ని ఇబ్బందులకు గురయిందీ, డాక్టరుగారు చిన్నపిల్లాడి స్వరంతో చెప్పుకుంటున్నారు! నర్సు సానుభూతి చూపుతోంది!

ఈ డాక్టరుగారు అవకాశం దొరికినప్పుడల్లా నర్సుకి తన భార్య గురించి పితూరీలు తప్ప మరేమీ చెప్పట్లేదు. పరాయి ఆడదానితో సంబంధం పెట్టుకోవాలని ప్రయత్నించే పెళ్లైన మగవాడు, తన భార్య గురించి ఆమెకు చెడుగా చెప్పి, ఆమె సానుభూతి పొందాలని చూస్తాడట! ఎక్కడో చదివాను!

నర్సుగారు కూడా తక్కువ తిన్నట్టు లేదు. డాక్టరుగారికి నచ్చే మాటలే మాట్లాడుతోంది. డాక్టరుగారి కొడుకు కూడా అదే ఆసుపత్రిలో కొత్తగా చేరాడట! అతన్ని తెగ పొగుడుతోంది! డాక్టరుగారికి పడని వారిని తిడుతోంది!

ఇంతలో డాక్టరుగారి ఫోను మోగింది. ఆయన భార్య బీనా. డాక్టరుగారింకా ఫోనెత్తలేదు. "ఓ బీనా..." నర్సు జాలి పడుతున్నట్టుగా, గోముగా నవ్వింది. "అయ్యో! మమ్మల్ని నీ ఆలోచనల నుంచీ దూరం చెయ్యలేకపోతున్నావే!" అని కాబోలు ఆ నవ్వుకి అర్థం! డాక్టరుగారు ఫోనెత్తాడు.

"ఆ ఏంటీ?! ఓవెన్ పని చెయ్యట్లేదా? ఏం చేసావు నువ్వు? ఏం నొక్కావు? ఆ?! హలో! హలో! ఇదిగో నేనిప్పుడు నీకు ఏం చెయ్యాలో ఫోన్‌లో ఏమీ చెప్పలేను! నేనింటికొచ్చాకా చూద్దాం! ఆ ఏంటీ?! వద్దు! వద్దు! రిపేర్ చెయ్యడానికి ఎవ్వర్నీ పిలవొద్దు. వాడొక రెండొందల డాలర్లు అడుగుతాడు! ఇంటికొచ్చాకా నేనే బాగు చేస్తాను!" డాక్టరుగారు విసుగ్గా ఫోన్ కట్ చేసాడు.

మళ్లీ ఇద్దరూ కబుర్లు కొనసాగించారు. డాక్టరుగారు సర్జన్ అట. ఆయన ఆసుపత్రిలోని మిగతా సర్జన్ల కంటే ఏ విధంగా గొప్పో నర్సు ఆయనకు వివరిస్తోంది! ఇంతలో నర్సుగారి ఫోను మోగింది, హాస్పిటల్ నుంచి, డాక్టరుగారి అపాయింట్‌మెంట్ కోసం, ఆపరేషన్ అట. "లేదు, లేదు, రేపు కుదరదు! May be Monday!" డాక్టరుగారి తరఫున తనే చెప్పేసింది!

"Are you okay with Monday?" డాక్టరుగారినడిగింది.

"No, no, Tuesday." డాక్టరుగారు చిన్న పిల్లాడిలా చెప్పాడు.

ఈమె ఫోన్లో operation confirm చేసింది. డాక్టరుగారు తన చేతిలోని వ్యక్తి అన్నట్టుగా ఉంది, ఆమె అవతలి వ్యక్తితో మాట్లాడుతున్న తీరు.

నాకేదో తత్త్వం బోధపడినట్లయింది. ఇంతలో "బ్రతుకు జీవుడా!" అనిపించేలా destination వచ్చేసింది. వాళ్లు సీసాలు సర్దుకుని దిగారు. డాక్టరుగారు తన పర్సులోంచి ఇరవై డాలర్లు తీసి నాకిచ్చాడు. ఇంత పెద్ద Tip! ఎప్పుడూ ఎవ్వరూ ఇవ్వలేదు! నాకు హుషారొచ్చింది.

వాళ్లు వెళుతుండగా చూసాను. డాక్టరుగారు షార్ట్సూ, రంగుల చొక్కా వేసుకుని, ఉత్సాహంగా నర్సుతో పాటు నడుస్తున్నాడు, concert వైపు. అమెరికాలో concert అంటే ఫ్రెండ్స్‌తో ఫ్యామిలీతో కలిసి తాగి, డాన్సు చేసి ఎంజాయ్ చేస్తారు...

నేను నిట్టూర్చాను.

ఈ ప్రపంచంలో ఎవరు ఏం చేసినా ఏదో ఒకటి ఆశించి చేస్తారు. బీనా గారికి డాక్టరుగారు కావాలి. డాక్టరుగారికి సరదాలు కావాలి. నర్సుగారికి డాక్టరుగారి మీద పెత్తనం కావాలి.

నాకేమో బాబుని పెంచుకోడానికి డబ్బులు కావాలి... ఇరవై డాలర్లు బ్యాగులో పెట్టుకుని, తర్వాతి Trip Request కోసం అక్కణ్ణించి బయలుదేరాను.

**(తరువాయి భాగం వచ్చే సంచికలో)**

# Our Proud Sponsors


SOFTRAMS

SOFTRAMS, LLC
www.softrams.com

- Portals
- Data Analytics
- Big Data Intake & Mining
- Analytics & App Development
- SOA & Systems Integration
- BPM

161 Fort Evans Road NE, Suite # 205, **Leesburg, VA** 20176
Phone : 571.918.8977 | Fax : 703.879.7589 | Email : info@softrams.com

2520 Lord Baltimore Dr. Suite #H, **Windsor Mill, MD** 21244
Phone : 571.918.8977 | Fax : 703.879.7589 | Email : info@softrams.com

DesiCharms

+1 571-888-1800
info@nridesicharms.com
www.nridesicharms.com

FREE CLASSIFIEDS
Food
News
Housing
Career
Health
Education
Events
Entertainment
Desi Bazaar
Tickets
Online Raffle
Business

Streams Inc

- Consulting
- Recruitment
- Placement

100 West Road, Suite 300
Towson MD 21204
(410)929-7087 (Main)
(410)988-3207 (Fax)

443-420-7131
Science Cosmos®
LICENSED AFTER SCHOOL CARE
STEAM PROGRAMS (6+ Years)
howard-east@sciencecosmos.com | | www.sciencecosmos.com/howard
www.facebook.com/howard.east.167
8480 Baltimore National Pike, #311 Normandy Shopping Center,
Ellicott City MD 21043

Paradise BIRYANI POINTE
**Paradise Biryani Pointe**
6400 Baltimore National Pike
Catonsville, MD 21228
**Phone**: 410-747-0080

ENTMatrix, Inc.
3448 Ellicott Centre Dr., Suite # 204,
Ellicott City, MD 21043
**Phone:** (410) 881-0455
**Email:** hr@entmatrix.com
http://www.entmatrix.com

PerigonSoft
- IT Staffing
- Software Development
- Application Maintenance
- QA Testing
- Software Re-Engineering
- IT Training

PerigonSoft
10440 Little Patuxent Parkway, Suite 500, Columbia, MD 21044, USA
Phone: 410-864-8488 | Fax: 866-708-1242
Email: info@perigonsoft.com

**Soma Barman**, Realtor
9251 Baltimore National Pike, Suite D
Ellicott City, MD 21042
Phone: 410-465-6900
Fax: 410-465-6922

THE BOB LUCIDO TEAM
of Keller Williams Integrity
INTEGRITY. KNOWLEDGE. RESULTS.

BEST BRAINS
ABACUS ❖ MATH ❖ ENGLISH ❖ GK
Abacus
Maths
English
G.K
ROCKVILLE
301-744-0000
ELLICOTT CITY
410-698-1700
AS LOW AS $79 per month
GERMANTOWN
301-540-3330
OWINGS MILLS
410-324-3000
https://www.bestbrains.com

# రవ్వ ఢోక్లా



- నూకల కొండల్

## కావలసిన పదార్థాలు:

**స్టెప్-1**



- రవ్వ (Sooji) - రెండు కప్పులు
- మంచి నీరు - ఒక కప్పు
- చిన్న అల్లం ముక్క, ఒక పచ్చి మిరప ( గ్రైండర్‌లో వేసి నూరాలి )
- ఒక టీ స్పూను నూనె
- అర టీ స్పూను పంచదార
- చిటికెడు పసుపు
- ఒక టీ స్పూను నిమ్మ రసం
- ఒక టీ స్పూను బేకింగ్ సోడా (Arm & Hammer)
- సరిపడినంత ఉప్పు

**స్టెప్-౨ (ఢోక్లా తాలింపు కోసం)**

- అర టీ స్పూను ఆవాలు
- అర టీ స్పూను జీలకర్ర
- ఒక టీ స్పూను నువ్వులు
- 5 రెబ్బలు కరివేపాకు
- చిటికెడు ఇంగువ (కావాలనుకుంటే)
- ఒక టీ స్పూను నూనె



**స్టెప్-3 (ఢోక్లా అలంకరణకి)**

- తరిగిన కొత్తిమీర
- ౨ స్పూన్లు సన్నగా తరిగిన కొబ్బరి
- జీలకర్ర - ౨ టీ స్పూన్లు

1. స్టెప్-1 లో చెప్పిన పదార్థాలు అన్నీ కలిపి ఒక 30 నిముషాలు ఉంచండి. ఇడ్లీ పిండి కన్నా కొంచెం మందంగా అయ్యేలా కలపండి..

2. కొంచెం మందంగా అయ్యాక ఒక టీస్పూను ఫ్రూట్ సాల్ట్ (ENO) కలపండి..





3. బుడగలు మాయం అయ్యే లోగా పిండిని కొద్దిగా నూనె ఉన్న పాన్ లో పొయ్యండి.

4. పిండిని సమానంగా విస్తరించేలా చెయ్యండి. పాన్ ని స్టీమర్ లో దాదాపు 20 నిముషాల పాటు ఉంచండి. అలా చల్లబడేదాకా కదిలించకండి.





5. ఢోక్లా ని ఒక పళ్ళెంలోకి తీసుకుని ముక్కలుగా కోసుకుని తాలింపు కోసం సిద్ధం చేయండి. తాలింపు కోసం పాన్‌లో నూనెని వేడి చేయండి.

6. నూనెలో ఆవాలు వేసి అవి చిటపటలాడే దాకా వేచి చూసి అప్పుడు జీలకర్ర కలపండి. అవి బంగారు వర్ణంలో వేగే దాకా ఉంచి కొంచెం ఇంగువ, నువ్వులు, కరివేపాకు కలిపి కొన్ని క్షణాలు తిప్పండి.





7. పైన బొమ్మలో చూపిన విధంగా వచ్చాక తాలింపు సమంగా ఢోక్లా పై చల్లండి.

8. చివరగా కొత్తిమీర మరియు తరిగిన కొబ్బరి చల్లి అలంకరించండి. ఇక తినడానికి రవ్వ ఢోక్లా సిద్ధం !!





# క్రిస్మస్ సంబరాలు - 2018

"సర్వ మతాలు సమానమే... కొలిచే రూపాలు వేరయినా అందరూ కోరుకునేది సర్వజన సుఖమే" అనే మాట TAM బాగా విశ్వసిస్తుంది. అందుకే తెలుగు పండుగలతో పాటు క్రైస్తవ సోదరులతో క్రిస్మస్, మహమ్మదీయ సోదరులతో ఈద్ ను తమ సభ్యులందరితో అంతే ప్రత్యేకంగా జరుపుకుంటుంది. డిసెంబరు 22, 2018 న పారడైస్ ఇండియన్ కుజీన్ లో TAM క్రిస్మస్ వేడుకలు ఎంతో ఆనందకరంగా సాగాయి. కార్మెల్ చర్చి నుండి ప్రత్యేక అతిథిగా విచ్చేసిన జాన్ గారు తమ సందేశం వినిపించారు. మేరీలాండ్‌లోని తెలుగు వారందరూ కలిసి ఒక చోట క్రిస్మస్ వేడుకలు జరుపుకోవడం ఆనందదాయకం అని సంతోషం వెలిబుచ్చారు.

క్రైస్తవ సోదరులు, సోదరీమణులు కీబోర్డ్ సాయంతో ప్రత్యేకమైన క్రిస్మస్ గీతాలు పాడి అందరినీ అలరించారు. ఈ సందర్భంగా శాంతా తాత నుండి చిన్నారులందరూ బహుమతులు పొందారు. అలాగే బైబిల్ లోని ప్రాథమిక ప్రశ్నలతో కూడిన క్విజ్ నిర్వహించి విజేతలైన చిన్నారులకు ప్రత్యేక బహుమతులు అందజేయడం జరిగింది. ఇక ఎప్పటిలాగే పసందైన విందుతో పారడైస్ ఇండియన్ కుజీన్ వారు అందరి మనసు దోచుకున్నారు.

దాదాపు 150 మంది TAM సభ్యులు పాల్గొన్న ఈ కార్యక్రమ నిర్వహణకు ఎంతో సహకారం అందించిన TAM సభ్యులు సాల్మన్ బిక్కి గారికి, కార్మెల్ చర్చి నుండి ప్రత్యేకంగా వచ్చిన జాన్ గారికి, వర్జీనియా నుండి విచ్చేసిన శ్రీధర్ గారికి TAM ప్రత్యేక కృతజ్ఞతలు తెలియజేసింది. అన్ని మతాలను సమానంగా గౌరవిస్తూ అమెరికాలోని తెలుగు సంస్థల్లో TAM తన ప్రత్యేకతను నిలుపుకుందని TAM ముఖ్య వ్యవస్థాపక సభ్యులు కూకట్ల శ్రీనివాస్ సంతోషం వెలిబుచ్చారు. ఈ కార్యక్రమం ఎంతో ఘనంగా జరగడానికి సహకారం అందించిన వివిధ TAM కమిటీలకు అధ్యక్షులు సామినేని శ్రీనివాస్ ధన్యవాదాలు తెలియజేశారు.




TAM
Telugu Association of Maryland




TAM




Merry Christmas!
TAM
Telugu Association of Maryland
మేరీలాండ్ తెలుగు సంఘం




HK58




TAM
Telugu Association of Maryland
Telugu Association of Maryland

# EXECUTIVE COMMITTEE - CHAIRS


Rajasekhar Cherukuri
TAM Patrika


Subbu Sista
Grievance Committee


Naga Prasad G
Grievance Committee


Archana Kathi
Cultural


Jagadish Ganapathinedi
By-Laws


Bhagath Yarlagadda
Sports


Suma Donga
Event Management


Haritha Chintapalli
Womens Sports


Bindu Tadivaka
Social Media


Srilakshmi Chaparala
Election Committee


Kishore Korrapati
Food Committee


Sujatha Srinivas
Decoration


Srinivas Potu
Spiritual


Baby Reddy Seelam
Hospitality


Smitha Bodepudi
Kids Activities


Madhavi Kaipa
Financial Audit


Harsha Peramaneni
Volunteer Services


Kondal Nookala
Community Services


Ramarao Tulluri
Transportation & Facility


Sombabu Mullapudi
Helpline


Narendra Koraganti
Photography

# EXECUTIVE COMMITTEE

## Co-Chairs



Ravi Kopparapu
TAM Patrika



Venkat Yarram
Spiritual



Bharath Reddy Vatti
Food Committee



Kiran Kumar Chandra
Event Management



Mrudula Mallina
Womens Sports



Vamshi Gandham
Transportation & Facility



Hari Kothurthi
Election



Ram Sista
Volunteer Services



Srini Tirumalasetti
Finance Audit



Shafi Syed
By-Laws



Ravi Dasari
Community Services



Harish Kukatla
Cultural



Srini Inampudi
Hospitality



Venu Mandava
Sports



Sruthi Bhushan
Kids Activities



Shanti Kuppili
Decoration



Swathi Ranga
Social Media



Shyamala Tirunagari
Helpline

# TAM Helpline

ప్రతి ఏడాది భారత దేశం నుండి ఎంతో మంది తెలుగు వారు అమెరికా వస్తూ ఉంటారు. ఇందులో పై చదువుల నిమిత్తం వచ్చే విద్యార్థులు, ఉద్యోగం కోసం వచ్చే వారు, పిల్లలను మరియు మనవడు -మనవరాళ్ళను చూడటానికి వచ్చే పెద్దలు ఉంటారు. ఇందులో మొదటి సారిగా అమెరికా వచ్చే వారు ఉండొచ్చు, లేదా మొదటి సారిగా మేరీలాండ్ వచ్చే వారు ఉండొచ్చు. ఇతర అమెరికా రాష్ట్రాల నుండి కూడా మేరీలాండ్ వచ్చే తెలుగు వారు నిత్యం ఎందరో ఉంటారు. వీరందరికీ ఎన్నో అవసరాలు, వివిధ విషయాలకు సంబంధించిన సందేహాలు ఉండొచ్చు. ఒక్కొక సారి చిన్న విషయాలయినా ఎవరిని అడగాలో తెలియని పరిస్థితి. ఇటువంటి అవసరాలను దృష్టిలో పెట్టుకుని TAM Helpline విభాగం ఏర్పాటు చేయడం జరిగింది. TAM సభ్యులు కొందరు ఇందులో పాలుపంచుకుంటారు. ఈ సహాయ కార్యక్రమాలలో TAM అంతర్జాతీయ సేవా సంస్థ TEAMAid తోను, జాతీయ తెలుగు సంస్థలయిన TANA, NATA మరియు ఇతర సంస్థల సహకారం కూడా తీసుకుంటూ ముందుకు సాగుతుంది. ఇందులో భాగంగా మేరీలాండ్‌లో ఏదన్నా అవసరం లేదా ఇబ్బంది ఉన్న తెలుగు వారు ఈ క్రింది నంబరుకు ఫోన్ చేసిన ఎడల సముచిత సహాయం చేయడానికి లేదా సమాచారం ఇవ్వడానికి ప్రయత్నం జరుగుతుంది.

**TAM Helpline Number: +1 443 914 3332**

TAM Helpline ద్వారా చేయగల సహాయాల్లో కొన్ని:

- మేరీలాండ్ ప్రాంతానికి కొత్తగా వచ్చే వారికి పేయింగ్ గెస్ట్ మరియు రెంటల్ అపార్ట్‌మెంట్ కి సంబంధించిన వివరాలు.
- అమెరికా సందర్శనకు వచ్చిన తల్లిదండ్రులకు ఆరోగ్య సమస్య వచ్చిన ఎడల సరైన డాక్టర్ల సమాచారం అందజేయడం. వారికి తొందరగా అపాయింట్‌మెంట్ దొరికే విధంగా కృషి చేయడం.
- అమెరికాలో మరణించిన తెలుగు వారి దేహాలను భారత దేశం చేర్చడానికి కావలసిన సమాచారం మరియు తోడ్పాటు.
- గృహహింస కు గురయిన వారికి అవసరమైన సమాచారం అందించడం.
- తీవ్ర వర్షాల వల్ల కానీ ఇతర కారణాల వల్ల కానీ ఇంటిలో ఇబ్బందులు ఎదురయిన వారికి తగిన విధంగా మానవ సహాయం చేయడం.

ఇంకా మరిన్ని విషయాల్లో తాము చేయగలిగినంత సహాయం చేయడానికి TAM Helpline సభ్యులు శాయశక్తులా ప్రయత్నిస్తారని మాట ఇస్తున్నాము.